స్థాపితం : 1930 LONGEST LIVING NEWS PAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవస్రవంతి : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :50 15.12.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00



నెల్లూరులోని జక్కా సుజాతమ్మ క్యాన్సర్ ఆస్పత్రిలో రేడియో థెరపీ యూనిట్ ప్రారంభానికి విచ్చేసిన రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాంకు జ్ఞాపికనిస్తున్న కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి.

# కల్లోలం తప్పదా?

## ఎమ్మెల్యేలు, ఎమ్పీలు, పారిశ్రామికులు, మూకుమ్మడిగా, పార్టీలకతీతంగా ముఖ్యమంత్రిపై దాడికి సిద్ధమౌతున్నారు!

ప్రశాంతంగా వున్న కోనేటిని రాయి విసిరి కల్లోల పరిచినట్లు, తన భూ స్వాధీన ప్రకటనతో రాష్ట్ర రాజకీయాన్ని అల్ల కల్లోలం చేశాడు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి. బొబ్బిలి ఉప ఎన్నికలో ఓటమి ఫలితంగా సిగ్గుతో చితికి పోయి, తలెత్తుకోలేని దీనావస్థలో వుండిన ప్రధాన ప్రతి పక్షం తెలుగు దేశం పార్టీకి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం కల్పించాడు. మూడేళ్లగా మంత్రి పదవులు ఇవ్వకుండా ఆశ పెట్టి చంపుతున్నప్పటికీ, పల్లెత్తు మాట అనకుండా అణిగి మణిగి పడివున్న స్వంత పార్టీ ఎమ్మెల్యేలలో తీవ్రమైన అసంతృప్తి, అలుక, ఆగ్రహం, నిరసన పెల్లుబుకే పరి

### భూములెవరు వదులుకొంటారు?

స్థితి కల్పించుకొన్నాడు. మార్గదర్శి డిపాజిటర్ల అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించి, ప్రతిపక్షాలన్నీ రామోజీరావుకు దాస్యం చేస్తూ, ప్రజా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాయని నిందించి, నోరెత్తకుండా చేయాలని వన్నిన వ్యూహం తెరమరుగై పోయి, అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దోషిగా నిలబడే దీనావస్థ తెచ్చి పెట్టుకున్నాడు. తనొకటి తలిస్తే దైవమొకటి తలచాడన్నట్లుగా తయారైంది ముఖ్యమంత్రి భూముల వ్యవహారం.

ఇడుపులపాయ ఎస్టేట్‌లో భూమి వదలుకొంటున్నానని ముఖ్యమంత్రి ప్రకటన చేయగానే, కాంగ్రెస్‌వాదులలో ఎక్కడ లేని సంభ్రమాశ్చర్యాలు వెల్లివిరిశాయి. దేశ చరిత్రలో ఏ రాజకీయ వాదీ ఇంత త్యాగానికి పూనుకోలేదని పోటీలు పడి మరీ కీర్తించారు. ఎమ్మెల్యేలు మందలు మందలుగా ఆయన వద్దకు వెళ్లి అభినందనలు చెప్పి వచ్చారు. అయితే ఆ సంతోషం ఒక్క రోజు కూడా నిలువలేదు. రామోజీరావు మీద కక్ష, కార్పణ్యాలు తీర్చుకోవడం కోసం ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం తమ ఆస్తులకు ముప్పు తెచ్చి పెడుతున్నదని అర్థమైన ప్రక్క క్షణం ఎమ్మెల్యేలలో ఉత్సాహం నీరుగారిపోయింది. భయం, ఆందోళన, దిగులు ఆవహించాయి.

రాష్ట్రంలో సగం మంది ఎమ్మెల్యేలు భూస్వాములే. అన్ని పార్టీలకు చెందిన వారు ఇందులో వున్నారు. కొందరికి వందల ఎకరాల విస్తీర్ణం వుంటే, మరికొందరికి వేల ఎకరాలు వున్నాయి. తమ తమ జిల్లాలో, హైదరాబాద్ పరిసరాలలో, బెంగుళూరు వంటి బయటి రాష్ట్రాలలో లెక్క లేకుండా భూములు కొన్నారు. రాజశేఖరరెడ్డి జలయజ్ఞం కోసం ఇచ్చిన మొబిలైజేషన్ అడ్వాన్స్ సమస్తం భూముల కొనుగోలుకే తరలి పోయిందన్నది జగమెరిగిన సత్యం. భూసంస్కరణల చట్టం ఒకటి వుందని, దాని ప్రకారం ఒక పరిమితికి మించి భూములు వుంచుకోవడానికి లేదన్నది బొత్తిగా మర్చిపోయారు అందరూ. అధికారులు పట్టించుకోలేదు. దాని ఫలితంగా భూసంస్కరణల ద్వారా సాధించిన ప్రయోజనానికి రెట్టింపు స్థాయిలో కొత్తతరం భూస్వాములు పుట్టుకుని వచ్చారు. రాజకీయవాదులు, కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు వందలాది ఎకరాల తోటలు నిర్వహించడం ఒక సాంఘిక దర్పంగా

తరువ 11వ పేజీలో

# రామోజీ కూడా 'ఢీ'కి రెడీ!

వేంపల్లి ఎస్టేట్ భూముల స్వాధీనానికి సిద్ధపడడం ద్వారా, రామోజీరావు విషయంలో తాను ఎంతకైనా తెగించబోతున్నానని సంకేతం ఇచ్చాడు ముఖ్యమంత్రి. దాన్ని సంకేతం అనడం కంటే, సవాలుగా వర్ణించడం సమంజసం. ఈ పరిణామంతో ఇద్దరి మధ్య జగడం పతాక స్థాయికి చేరింది. ముఖ్యమంత్రి స్థాయిలోనే రామోజీరావు కూడా అమీ తుమీ తేల్చుకోవడానికి సిద్ధపడుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను మూడు రూపాలలో ఇబ్బంది పెట్టే అవకాశం వుంది. మొదటిది – మార్గదర్శి డిపాజిట్ల వ్యవహారం. ఆర్థిక నేరాల చట్టం ప్రయోగించి, రామోజీరావును అరెస్టు చేసి, జైలులో పెట్టడానికి వున్న అవకాశాలను ప్రభుత్వ న్యాయ నిపుణులు అన్వేషిస్తున్నారు. రిజర్వు బ్యాంక్ ద్వారా మార్గదర్శి సంస్థలన్నిటి మీద ఆర్థిక ఆంక్షలు విధించి, బ్యాంక్ ఖాతాలు స్థంబింప చేసి, వ్యాపార కార్యకలాపాలన్నింటినీ దెబ్బ తీయడానికి ఢిల్లీలో ఎమ్పీల బృందం ఒకటి ఆర్థిక మంత్రిత్వ శాఖ చుట్టూ తిరుగుతున్నది. చిట్ ఫండ్ చట్టాన్ని కఠినతరం చేసి, మార్గదర్శి చిట్ ఫండ్ వ్యాపారం నిలిపి వేయడానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి రోశయ్య చట్టాలన్నీ చదువుతున్నాడు.

తరువ 11వ పేజీలో

## జమీన్‌రైతు

### ప్రకటనల ధరలో మార్పు

డిసెంబర్ 29 తేది సంచిక నుంచి జమీన్‌రైతు వారపత్రిక ప్రకటనల ధరలు, సైజులలో మార్పు జరుగుతున్నది. ఇప్పటి వరకు పాటించిన కాలమ్ సెంటీ మీటరు స్థానంలో అంతర్జాతీయ సాంప్రదాయాలకు అనుగుణంగా చదరపు సెంటీ మీటరు పద్ధతి అమలు చేస్తున్నాము. ఇక నుంచి జమీన్‌రైతు ప్రకటనల ధరలు ఈ క్రింది విధంగా వుంటాయి.

| | | |
|---|---|---|
| కాలమ్ ఎత్తు | : | 36 సెం.మీ |
| పేజీలో కాలంల సంఖ్య | : | 5 |
| కాలం వెడల్పు : | | |
| 1 కాలమ్ | : | 4.5 సెం.మీ |
| 2 " | : | 9.5 సెం.మీ |
| 3 " | : | 14.5 సెం.మీ |
| 4 " | : | 19.5 సెం.మీ |
| 5 " | : | 24.5 సెం.మీ |
| పేజీ మొత్తం విస్తీర్ణం | : | వెడల్పు 28 సెం.మీ X ఎత్తు 40 సెం.మీ |
| ప్రింట్ విస్తీర్ణం | : | 24.5 సెం.మీ X 36 సెం.మీ |

ప్రకటనల ధర :

చదరపు సెంటీ మీటరు : రు 20.00లు

| | | బ్లాక్ అండ్ వైట్ | కలర్ |
|---|---|---|---|
| మొదటి పేజీ | : | 50% అదనం | 100% అదనం |
| వెనుక పేజీ | : | 25% అదనం | 50% అదనం |
| లోపలి పేజీ | : | - | 25% అదనం |
| పెండ్లి ఫోటోలు | : | 30% తక్కువ | 20% తక్కువ |

పాఠకులు, ప్రకటనకర్తలు ఈ మార్పులను గుర్తించి, యధా ప్రకారం తమ ఆదరణ కొనసాగిస్తారని ఆశిస్తున్నాము.

–మేనేజర్



## నయా భూస్వాములు

2వ పేజీ తరువాయి

మలు, సారా, బ్రాందీ వ్యాపారాలలో సంపాదించిన సొమ్మును చాలా మంది సంపన్నులు భూముల మీద పెట్టుబడి పెట్టారు. 2వేల ఎకరాల వరకు కొనుగోలు చేసిన వారున్నారు జిల్లాలో. వంద నుంచి ఐదు వందల ఎకరాల భూమి కల్గిన వారి సంఖ్య వందలలోనే వుంటుంది. ఈ భూములు చవక గావడంతో ఇతర జిల్లాలకు చెందిన వారు కూడా పెద్ద సంఖ్యలో వచ్చి ఇక్కడ భూములుకొన్నారు. రాపూరు, వెంకటగిరి, గూడూరు, పొదలకూరు, వింజమూరు, ఉదయగిరి, ఆత్మకూరు, మనుబోలు తదితర ప్రాంతాలలో వందలాది ఎకరాలలో విస్తరించిన ఫామ్‌లు వెలిశాయి. మామిడి, పామోలివ్, యూకలిప్టస్, సవక తోటలకు వాడుతున్నారు ఈ భూములను. ఒక్కొక్క గ్రామంలో వందలాది ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నప్పటికీ ఏ అధికారి కూడా ఇప్పటి వరకు అభ్యంతరం పెట్టలేదు. సీలింగ్ చట్టం ఒకటి వుందన్న సంగతే అందరూ మర్చిపోయారు. కాంట్రాక్టర్లు, పారిశ్రామికులు కొనుగోలు చేసిన భూములలో అధిక భాగం బ్యాంక్ తనఖాలకు ఉపయోగపడ్డాయి.

పెద్ద విస్తీర్ణంలో భూములుకొన్న ప్రతి చోట డి-ఫారం పట్టాలు, అసైన్డ్ భూములు, శివాయి పోరంబోకులు వంటి సమస్యలున్నాయి. వంద, రెండు వందల ఎకరాల భూమి కొన్నప్పుడు దాని మధ్యలో వుండే ఇటువంటి వాటిని కూడా తక్కువ ధరకు కలిపేసుకున్నారు. పట్టా భూముల నుంచి వీటిని విడదీయడమంటే ఆ తోటల స్వరూపాన్ని ఛిద్రం చేయడమే అవుతుంది.

రెండేళ్ల క్రితం కలెక్టర్ రాజశేఖర్ ఆ ప్రయత్నం చేశారు. డి-ఫారం పట్టాలు కొని తమ భూమిలో కలుపుకొన్న వారిని అరెస్ట్ చేయమని ఎమ్మార్వోలకు ఆదేశాలిచ్చారాయన. అయితే ఇంత తీవ్రమైన హెచ్చరిక కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. పెద్ద పెద్ద తోటలున్న వారు క్రింది స్థాయి రెవిన్యూ ఉద్యోగులను మచ్చిక చేసుకొని తమ తప్పులు బయటపడకుండా దాచి పెట్టుకోగలిగారు. గ్రామాలలోని చిన్న చిన్న రైతులు మాత్రం కలెక్టర్‌కు భయపడి వాటిని వదిలి పెట్టేశారు. అందువల్లనే కలెక్టర్ అంత ప్రయత్నం చేసినా పది వేల ఎకరాలు కూడా స్వాధీనం కాలేదు. అధికారులు చిత్తశుద్ధితో డి-ఫారం పట్టా భూముల వాస్తవ పరిస్థితిని వెలికి తీస్తే కనీసం రెండు లక్షల ఎకరాల వరకు బయటపడతాయని అంచనా.

ఈ నేపథ్యంలో రాజశేఖరరెడ్డి గారు చేసిన భూస్వాధీనం మరొకసారి ఈ అంశంపై ప్రజల దృష్టి ప్రసరింపజేస్తున్నది. జిల్లాకు చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వందల ఎకరాల విస్తీర్ణంలో భూములున్నాయి. నెల్లూరుతోపాటుగా హైదరాబాద్, బెంగుళూరు, మద్రాసు వంటి నగరాలలో కూడా వీరికి విస్తారమైన భూ ఆస్తి వుంది. భూసంస్కరణ చట్టం ప్రకారం దేశంలో ఎక్కడా కూడా పరిమితికి మించిన కమతం వుండకూడదు. కుటుంబానికి ఒక యూనిట్ అనే లెక్కలో ఇతర రాష్ట్రాలు, నగరాలలో వుండే భూములు కూడా కలిసి వుంటాయి. దాని ప్రకారం ఈ ఎమ్మెల్యేల భూములు కూడా స్వాధీనం చేసుకొనే వీలు వుంది. కాని అది జరిగే పనేనా? రాజశేఖరరెడ్డి వలె స్వచ్ఛందంగా వదులుకోవడం సంగతి దేవుడెరుగు బలవంతంగా తీసుకోవడానికి ప్రయత్నించినా అంగీరించరన్నది నిజం. తమ అధికారాన్ని పలుకుబడిని వాడి ప్రతి అంగుళం భూమి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు.

కృష్ణపట్నం, తడ, మేనకూరు వంటి ప్రాంతాలలో పారిశ్రామిక వాటికల వల్ల భవిష్యత్తులో భూముల ధరలు బాగా పెరుగుతాయని ఆశపడి గత రెండేళ్లలో చాలా మంది సంపన్నులు వందలాది ఎకరాల భూములు కొనుగోలు చేశారు. వీరందరి పరిస్థితి ఏమిటన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న. సీలింగ్ చట్టం వెలుగులోకి వచ్చింది కాబట్టి వీరి వద్ద భూములుకొనే వారు ప్రమాదం కొని తెచ్చుకొన్నట్లే అవుతుంది. తమకు భూమి అమ్మేవారు మిగులు భూమి లేనివారు అన్న అధికారిక పత్రం కలిగిన వారైతే తప్ప అమ్మకాలు, కొనుగోలు వివాదాలలో పడిపోవడం ఖాయం. దాని వల్ల భూముల లావాదేవీలు నిలిచి పోయే ప్రమాదం వుంది. అది ధరల పతనానికి దారి తీయవచ్చు.

ఇది పెద్ద రాజకీయ వివాదానికి దారి తీసే ప్రమాదం కూడా వుంది. గిట్టని వారు ప్రతిపక్షాలు ఇటువంటి రాజకీయ వాదుల మిగులు భూమి సమాచారాన్ని రచ్చకెక్కించే ప్రయత్నం సహజంగానే జరిగిపోతుంది. సమాచార హక్కు అమలులో వుంది కాబట్టి సమాచారం సేకరించడం చాలా సులభం ఇప్పుడు. మొత్తం మీద ఈ భూ సమస్య ముందు ముందు రాజకీయ వివాదాలకు రెవిన్యూ ఉద్యోగుల అవినీతికి ఆస్కారం కలిగించబోతున్నది.



నెల్లూరు సిఎంఆర్ ఎక్స్‌క్లూజివ్ షోరూంలో నక్షత్ర డైమండ్స్ జ్యువెలరీని ప్రారంభిస్తున్న ఎస్పీ లక్ష్మిరెడ్డి. ప్రక్కన షోరూం అధినేత వాసు, రాజీయాడ్ పెంచలయ్య వున్నారు.

## పోలీసులూ!

5వ పేజీ తరువాయి

లని సిఐలను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే వారెంట్లను కేసుల ప్రాధాన్యతను బట్టి ఎన్ని పరిష్కరించగలం? పరిష్కరించలేనివెన్ని? అనే విషయమై ఎస్‌ఐలతో కలిసి చర్చించి నివేదిక అందజేయమని సిఐలను కోరారు. సమావేశంలో డిఎస్పీలు సిఐ, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.


జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354






బ్రాహ్మణ వివాహ
సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-6527494

